## మరకాలకుప్పంలో వికసిత్ భారత్‌యాత్ర

గుడిపాల, జనవరి 5 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై శుక్రవారం మండలంలోని మరకాలకుప్పం గ్రామ పంచాయతీలో వికసిత్ భారత్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాల గురించి మండల బిజెపి అధ్యక్షుడు ధనంజయనాయుడు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలలో జిల్లా బిజెపి కార్యదర్శి కెసి బాబు, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎ.మోహన్‌నాయుడు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజన్, నాయకులు సురేష్‌కుమార్, బిజెపి కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళితద్రోహి డిప్యూటీ సిఎం: భీమినేని చిట్టిబాబు

పాలసముద్రం, జనవరి 5 ప్రభాతవార్త:

డిప్యుటీ సిఎం నారాయణస్వామి దళితద్రోహి అని రాష్ట్ర తెలుగుదేశం ప్రభావశీలుర గుర్తింపు కమిటీ సభ్యుడు భీమినేని చిట్టిబాబు ధ్వజమెత్తారు. పాలసముద్రం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం భీమినేని చిట్టిబాబు విలేకరులతో మాట్లాడుతూ జిడినెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జీ డాక్టర్ థామస్‌పై డిప్యుటీ సిఎం డాక్టర్ థామస్ అక్రమంగా ఆసుపత్రులను నడిపి అక్కడి నుండి తీసుకువచ్చిన డబ్బును ఇక్కడ పంపిణీ చేస్తున్నారని అనుచిత వాఖ్యలు చేయడం పద్ధతి కాదన్నారు. సమావేశంలో మండల దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌మండడి, నాయకులు సాంబశివన్, రవినాయుడు, ఏలుమలై తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తల మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

చిత్తూరురూరల్, జనవరి 5 ప్రభాతవార్త:



చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 11వ వార్డు లక్ష్మాంబపురం హరిజనవాడలో అనారోగ్యంతో మృతిచెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సురేష్ పార్థీవదేహాన్ని జిజెఎం ట్రస్ట్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవుల నాయుడు సందర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందచేసారు. అలాగే గుడిపాల మండల పంచాయతీ పరిధిలోని బట్టువాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రమణ్యంనాయుడు అకాల మృతి చెందడంతో ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియచేసారు.

## చీపరు పట్టిన కమీషనర్ డాక్టర్ జె.అరుణ



చిత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త: పారిశుధ్య కార్మికుల సమ్మెతో నగర పరిధిలో పారిశుధ్యలోపం అధికం కావడంతో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ చీపరు పట్టి నగరంలో కొన్ని చోట్ల స్థానిక యువతతో కలిసి వీధులను శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ బజారువీధి, డిఐ రోడ్డు, వన్నియర్‌బ్లాక్ ప్రాంతాల్లో స్థానిక యువతతో చీపరు పట్టి వీధులు శుభ్రం చేశారు. వీధులు శుభ్రం చేసిన వారిలో అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాధం, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## జగన్ పాలన అంతమే లక్ష్యం
### - మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు

బంగారుపాళ్యం, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి పాలన అంతంకు సమయం ఆసన్నమైందని మాజీ ఎమ్మెల్యే బిఎన్.రాజసింహులు అన్నారు. శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బొమ్మాయిపల్లి, దండువారిపల్లి, జంబువారిపల్లి, వజ్రాలపురం, మాధవనగర్ గ్రామాల్లో పూతలపట్టు టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కోకా ప్రకాష్‌నాయుడు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, జనార్ధన్‌గౌడు, ఉపాధ్యక్షులు కమలనాథరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు రమేష్, పార్లమెంటు బిసి కార్యదర్శి హరిప్రసాద్, సర్పంచ్ అమర, నాయకులు నీరజాక్షులు గౌడు, ధరణినాయుడు, వంశీచౌదరి, హేమచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సల్లాపురెమ్మ ఆలయంలో విశేష పూజలు

రామకుప్పం, జనవరి 5 ప్రభాతవార్త



రామకుప్పంలోని శ్రీ సల్లాపురెమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం 108లీటర్ల పాలతో అభిషేకం నిర్వహిఒచారు. పుష్పాలతో అలంకరించారు. కార్యక్రమాల్లో భక్తులతో పాటు నేతలు ఆనందరెడ్డి, పెరుమాళ్, పద్మమ్మ, అలివేలు మంగమ్మ, బాలరాజు, మంజునాథ్, మోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బాలగణిత అవధానుల అభినందన సభ

చిత్తూరురూరల్, జనవరి 5 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం, విజయం డిగ్రీ కళాశాల నందు మొట్టమొదటి సారిగా 13పాఠశాలల్లో 30మంది విద్యార్థులతో గణిత దినోత్సవం రోజున నిర్వహించిన బాల అవధానులకు జనవిజ్ఞాన వేదిక, ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫోరం సంయుక్తంగా అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ దేశ సంపదలో 70శాతం ఆదాయం సాఫ్ట్‌వేర్ ద్వారా లభిస్తోందని, దీనికి గణితమే మూలమని గణితం ప్రాధాన్యత నేటి ఆర్థిక వ్యవస్థకు పునాది అని పేర్కొన్నారు. అలాగే స్పందన ఫౌండేషన్ శ్యామల దేవి మాట్లాడుడుతూ గణిత అవధాన గురువు అరుణశివప్రసాద్ ఆధ్వర్యంలో ఒకేసారి 30మంది విద్యార్థులతో అవధానాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. లైన్స్‌క్లబ్ గోల్డ్ అధ్యక్షులు ఎం.వి. శ్రీధర్, పాపుదేశి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జయంతి, జనవిజ్ఞాన వేదిక పర్యావరణ విభాగం కన్వీనర్ సుధాకర్, మ్యాథ్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమనాయుడు, జడ్ఎస్ఎస్ కోఆర్డినేటర్ త్యాగరాజునాయుడు, గల్లా రంగనాథం, విజయకుమార్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన వైకాపా నేత రాజ్‌కుమార్



కాణిపాకం, జనవరి 5 ప్రభాతవార్త: ఐరాల మండల వైకాపా సీనియర్ నాయకుడు కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానం మాజీ ఛైర్‌పర్సన్ లత భర్త రాజ్‌కుమార్ శుక్రవారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం తిరుపతిలో జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులకు అన్నదానం
### - జిజెఎం ట్రస్ట్ తరపున సహాయసహకారాలు

చిత్తూరురూరల్, జనవరి 5 ప్రభాతవార్త:

గత మూడు రోజులు తమ న్యాయమైన కోర్కెలు వేతనం పెంచడంతో పాటు అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులకు జిజెఎం ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులనాయుడు శుక్రవారం అన్నదానం ఏర్పాటుచేసారు. సుమారు 400మంది పారిశుధ్య కార్మికులకు అన్నదానం చేసి ప్రజారోగ్యాన్ని రక్షించడంలో కార్మికుల సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాంటి పారిశుధ్య కార్మికులకు ట్రస్ట్ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు హేమాద్రినాయుడు, మధుసూదన్, సుధాకర్‌నాయుడు, చంద్ర, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## 2024ఎన్నికల రాష్ట్రవాల్మీకి అభ్యర్థిగా పుంగనూరు సుకుమార్‌బాబు

పుంగనూరు, జనవరి 5, ప్రభాతవార్త:

2024 సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకిబోయ సంఘ పార్టీ అభ్యర్థిగా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి,విశ్రాంత డిఎస్పీ,రాష్ట్రపోలీస్ సేవాపతక గ్రహీత కనుమకుట సుకుమార్‌బాబుకు టిక్కెట్టు కేటాయించినట్లు ఆపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు విక్రమ్‌బోయ ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు ఆయన రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసే 17 మంది అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేశారు. తొలిజాబితాలో చిత్తూరుజిల్లానుంచి పుంగనూరు సుకుమార్‌బాబు, తంబళ్ళపల్లి నియోజకవర్గానికి ఈగాది రాజశేఖర్‌బోయ, కుప్పం నియోజకవర్గం నుంచి వాల్మీకి నల్లబోతుల మల్లికార్జునల పేర్లు ఖరారు చేశారు.

## గంగమ్మకు రాహూకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 5 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకం జరిగింది. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో పలు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పుష్కరిణీ వద్ద ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. పలమనేరు సిఎస్.నవీన్‌కుమార్ ఆయన మిత్రులు అన్నదానానికి కూరగాయలు సమకూర్చారు. ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఒ చంద్రమౌళి, ధర్మకర్తల మండలి సభ్యులు రాజేష్, భారతిసురేష్, అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## 7న నరేన్ ఫౌండేషన్‌చే ఉచిత వైద్య శిబిరం

చౌడేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ బాలసముద్రంలో ఈనెల 7న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు తులసీరామ్ తెలిపారు. డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ రాజమణి, మాదిరాజు ప్రదీప్‌రాజు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే శిబిరంలో చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధుల్లో నెలకొని వున్న సమస్యలు, ముఖ్యంగా గ్యాస్టిక్, మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలకు సంబంధిత వైద్యులచే పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారనీ, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## జిల్లా వైకాపా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌కు సత్కారం



చిత్తూరురూరల్, జనవరి 5 ప్రభాతవార్త: చిత్తూరుపట్టణం, ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా ఎంపికైన సయ్యద్ సర్దార్‌ను దుశ్శాలువతో ఘన సత్కారం చేసినట్లు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్‌చైర్మెన్ గఫార్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో మైనార్టీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు షకూరు అను, అంజుమున్ కమిటీ అబ్దుల్‌గని, రషీద్, హైరోడ్డు సెక్రటరీ అక్మల్‌ఖాన్, తాజ్, జిల్లా వైసిపి లీటల్ సెల్ మోహిద్‌లు వున్నారు.

## ఆలయ నిర్మాణంకు జడ్పీటిసిచే 51వేల విరాళం

శాంతిపురం, జనవరి 5ప్రభాతవార్త

మండలంలోని అబకలదొడ్డి గ్రామంలో శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణంకు శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులు తనవంతు సాయంగా 51వేల విరాళంను అందించారు. ఈ ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ చిన్నప్ప పాల్గొన్నారు.


## మాట తప్పని వ్యక్తి సిఎం జగన్ - ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం, జనవరి 5 ప్రభాతవార్త



ప్రజలకు ఇచ్చిన మాట తప్పని వ్యక్తి సిఎం జగన్ అని ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంచెలంచెలుగా పింఛన్ల సొమ్మును మూడు వేలకు పెంచి అందించడం జరుగుతోందన్నారు. మండలంలో ఇదివరకే 8728పెన్షన్లు ఉండగా కొత్తగా 137మంజూరు కాగా 2.67కోట్ల మేర ప్రతి నెలా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్ బాబురెడ్డి, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, పరిశీలకుడు రెడ్డెప్ప, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్ మురళి, ఎంపిడిఒ రాధాకృష్ణ, సెంధిల్, ప్రసాద్, అబ్దుల్, జబి ఉల్లా, యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## అర్హత వున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
### - ఎంపీ రెడ్డప్ప




చిత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త: అర్హత వుండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని వారికి మరొక అవకాశం కల్పించి సిఎం వైఎస్ జగన్ ద్వైవార్షిక లబ్ది కింద సంక్షేమ పథకాల నగదును లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని ఎంపీ రెడ్డప్ప పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్ తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం ద్వైవార్షిక నగదు లబ్ది మంజూరు కార్యక్రమంను కంప్యూటర్ బటన్ నొక్కి వర్చువల్ విధానంలో ప్రారంభించగా జిల్లా సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుండి ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డప్ప, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, జడ్పీ మహిళా స్థాయి సంఘ ఛైర్‌పర్సన్ భారతి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ద్వైవార్షిక లబ్ది కింద వైఎస్ఆర్ ఇబిసి నేస్తం కింద 137 మంది లబ్దిదారులకు రూ.20.55 లక్షలు, జగనన్న అమ్మఒడి కింద 1,343 మందికి రూ.1.90 కోట్లు, జగనన్న చేదోడు కింద 420 మందికి రూ.42 లక్షలు, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద 54 మందికి రూ.44.95 లక్షలు, వైఎస్ఆర్ కాపునేస్తం కింద 18 మందికి రూ.2.70 లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద ఒకొక్కరికి రూ.24 వేలు, వైఎస్ఆర్ వాహనమిత్ర కింద 92 మందికి రూ.12.75 లక్షలు లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, జిల్లా బిసీ సంక్షేమ అధికారి రబ్బానీభాష, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ జెడి డాక్టర్ రాజ్యలక్ష్మి, బిసీ కార్పొరేషన్ ఇడి శ్రీదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, డిఎల్‌డిఒ రవికుమార్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పెన్షన్లను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

చిల్లకూరు, జనవరి 5, ప్రభాతవార్త

చిల్లకూరు మండలం ఎంపిడిఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే వరప్రసాద్ పాల్గొన్నారు. సిఎం జగన్ పెంచిన 3000 రూపాయిలు పెన్షన్లను లబ్ధిదారులకు వైసిపి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఒకేసారి పెన్షన్ మొత్తాన్ని రూ. 2250తో ప్రారంభించారు. ఆ తర్వాత ఏటా రూ. 250 పెంచుకుంటూ ఇప్పుడు చివరిగా రూ. 3000 అందిస్తున్నారు. 66.34 లక్షల పెన్షన్లకు ఏటా జగన్ మోహన్ రెడ్డి సర్కార్ రూ. 23,556 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు, మండలం ఏఎంసి చైర్మన్ ఓడూరు యమనమ్మ, జెడ్పిటిసి మన్యం శీనయ్య, ఎంపిడిఓ డాక్టర్ వివి సూర్య సాయి ఎంపిటిసి దారా కోటేశ్వరరావు కమ్మువారిపాలెం గ్రామ సర్పంచ్ చిట్టేటినారాయణ, నాయకులు దిలీప్ రెడ్డి, శివ బూతు సుబ్రమణ్యం, సచివాలయం కన్వీనర్లు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

స్థానిక త్యాగరాజావీధిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిధిగా ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డా. రోహినమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాత గా కె. సౌజన్యమ్మ 5000, కీ.శే. మనపాటి విక్టోరిమామ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మనపాటి రవీంద్రబాబు 5000 అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన కార్యదర్శి ఎస్. లక్ష్మి, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

గూడూరు పట్టణం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ సమీపంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ముఖ చైతన్య స్వరూపుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువత స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, బిసి నాయకులు భాస్కర్ గౌడ్, ముస్లిం మైనారిటీల నాయకులు అజీజ్ ఖాన్, సుబ్రమణ్యం, సచివాలయం కన్వీనర్ పరమేష్, సూర్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సెక్టార్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
### ఆర్వో కోదండరామ్

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేట నియోజకవర్గం ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సెక్టార్ ఆఫీసర్లకు వారి విధులపై గూడూరు డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో ట్రైనింగ్ ప్రోగ్రాం రిటర్నింగ్ ఆఫీసర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో సెక్టార్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలని ఒక్కొక్క ఆఫీసర్‌కి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో పాటించవల్సిన నియమనిబంధనల గురించి ట్రైనింగ్ ప్రోగ్రాంలో తెలియజేస్తారని వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు శ్రీనివాసులు, చంద్ర, ముని, తహశీల్దార్లు, సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అమెరికా వైసీపీ సోషల్ మీడియా కోకన్వీనర్‌గా మైలం సురేష్ నియామకం

గూడూరు, జనవరి 5 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యుఎస్ఎ సోషల్ మీడియా కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో గూడూరు నియోజకవర్గం నుంచి మైలం సురేష్‌రెడ్డిని అమెరికా సోషల్ మీడియా కోకన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా మైలం సురేష్‌మాట్లాడుతూ తనను అమెరికా సోషల్ మీడియా కోకన్వీనర్ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనను నమ్మి బాధ్యత అప్పగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, సజ్జల భార్గవకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. వైసీపీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళతామని అన్నారు.

## సమసమాజ స్థాపనకు మూలస్తంభాలు పాత్రికేయులు
### - యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘవేంద్ర

గూడూరు, జనవరి 5 ప్రభాతవార్త



సమసమాజ స్థాపనకు మూలస్తంభాలు పాత్రికేయులే అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘవేంద్ర అన్నారు. శుక్రవారం పెద్దమసీదు వీధిలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రెండే వేర్వేరు అసోసియేషన్లను ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమన్నారు ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయకుమార్‌మ ఆట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం యూనియన్లను ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జమాలుల్లా మాట్లాడుతూ ఫోరం ఏర్పడినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఎం.ప్రభుదాస్ మాట్లాడుతూ వార్తలు, ప్రకటనలు సేకరించే క్రమంలో విలేఖరులు పరుగులు తీస్తుంటార న్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. మెమొంటోతో పాటు రూ.50 వేలు నగదును రెండు యూనియన్లకు ఫోరం జాతీయ అధ్యక్షులు చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు గూడూరు గోపాల్, సాంబమ్మ, వెంకటేశ్వర్లు, అయ్యప్ప, మణి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు షేక్ జమాలుల్లా, శివకుమార్, ఉడతా శరత్ యాదవ్ లు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట డిగ్రీ కళాశాలకు ఇంటర్నేషనల్ హెచ్‌వైఎం సర్టిఫికెట్స్




సూళ్లూరుపేట, జనవరి 5 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని విఎస్ఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వరుసగా మూడవ సారి హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్‌కు సంబంధించి ఐఎస్‌ఓ సర్టిఫికెట్‌ను ఇటీవల ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎల్‌వి శంకర్‌శర్మ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన చేస్తున్నందు వల్ల ఐఎస్‌ఓ 21001-2018 పర్యావరణానికి చేస్తున్న కృషికి గాను ఐఎస్‌ఓ 1401-2015, శక్తి ఉత్పత్తి పొదుపుగా వినియోగించినందుకు ఐఎస్‌ఓ 50001-2018 సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. గత మూడేళ్లుగా తమ కళాశాలకు ఈ అవార్డులు రావడం సంతోషకరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ విక్టోరియారాణి, కోఆర్డినేటర్ డాక్టర్ వి.రాజా తదితరులు పాల్గొన్నారు.


## సూళ్లూరుపేటలో 427వ నేత్రదానం

సూళ్లూరుపేట, జనవరి 5 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు శుక్రవారం 427వ నేత్రదానం అందింది. మండల పరిధిలోని దావాదిగుంట గ్రామానికి చెందిన శ్రీహరికోట వేమమ్మ మృతిచెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమె కార్నియాలను సేకరించి చెన్నై శంకర నేత్రాలయకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం
### - పాశం సునీల్‌కుమార్


గూడూరు, జనవరి 5 ప్రభాతవార్త



వైసీపీ అవినీతి పాలనతో పాటు అరాచకాలను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. ఈ నెల 9వ తేదీన వెంకటగిరిలో జరిగే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గూడూరు టిడిపి కార్యాలయంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డిల అధ్యక్షతన పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పింఛన్ల పెంపు చారిత్రాత్మకం
### - ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట, జనవరి 5 ప్రభాతవార్త



దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్లను రూ.3 వేలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెంచడం చారిత్రాత్మకమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపికతో కలిసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను రూ.3 వేలకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, మండల వైసీపీ అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, వైసీపీ నాయకులు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జునరెడ్డి, చదలవాడ కుమార్, గంధవల్లి సిద్దయ్య, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
### తిరుపతి జిల్లా బిజేపి అధ్యక్షులు చంద్రప్ప

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త



గూడూరు నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి జిల్లా బిజేపి అధ్యక్షులు చంద్రప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపా రెడ్డి, పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వర రావు మాట్లాడుతూ దేశమంతటా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత సంకల్ప యాత్ర వివరాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆవాస యోజన, ఉజ్వల యోజన, ఈ శ్రమ యోజన, రైతు బరోసా, ఆయుష్మాన్ భారత్, గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న మాతృ వందన యోజన, ఉపాధి హామీ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలి
### ఎమ్మెల్యే వర ప్రసాద్‌రావు

కోట,జనవరి 5 ప్రభాతవార్త

ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడి అవ్వతాతలకు నెలకు రూ 3 వేలు రూపాయాలను ఇస్తున్నారని స్థానిక శాసన సభ్యులు డా. వెలగపల్లి వర ప్రసాద్‌రావు చెప్పారు. శుక్రవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో వైస్సార్ పించన్ కానుక కారక్రమంలో వర ప్రసాద్‌రావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం మాట తప్పకుండా పింఛన్ ఇస్తున్నారని పేర్కొన్నారు. కోట మండలంలో 42 మందికి నూతనంగా పింఛన్లు అందచేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మారెళ్ల భవానీ, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, నరమాల వెంకటరమణయ్య, ఎంపిటిసి సభ్యులు మోబిన్‌బాష, చిట్టేడు సొసైటి మాజీ ఛైర్మెన్, ఉలవకాయల ప్రసాద్, గురుస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్, కార్యదర్శి, శ్రీనివాసులు, తదిరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోట,జనవరి 5 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలని ఎండివో మారెళ్ల భవాని అన్నారు. శుక్రవారం కోట మండలం చెందోడులోని గ్రామ సర్పంచ్ దేవరెడ్డి మాదవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎండివో భవాని పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న ఆరోగ శ్రీ పథకాని రూ 25 లక్షల కు ప్రభుత్వం పెంచిందన్నారు. అనంతరం సర్పంచ్ దేవారెడ్డి మాదవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మరో సారి ప్రజలు ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దేవారెడ్డినాగుర్ రెడ్డి, మేకల గోపాల్, ఉప సర్పంచ్ మేకల విజయనిర్మల,ఎంపిటిసి పద్మ,సచివాలయ ఉద్యోగులు, వాలింటర్లు, వైద్యనిపుణులు పాల్గొన్నారు.

# మూడు వేల రూపాయాలు వైఎస్ఆర్ పింఛన్ కానుక

## - పేదల పక్షపాతి జగనన్న - చంద్రబాబును నమ్మద్దండి : డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పం, జనవరి 5 ప్రభాతవార్త : నేటి నుంచి అవ్వ...తాతలకు వైఎస్ఆర్ పింఛన్ కానుక మూడు వేల రూపాయలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, పేదల పక్షపాతి అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోన ఎంపిడివో ఆవరణంలో వైఎస్ఆర్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు గడప గడపకు అంజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వందే అన్నారు. పాదయాత్రలో ఇచ్చి హామీమేరకు అవ్వ తాతలకు మూడు వేల రూపాయలు చేశారని స్పష్టం చేశారు. నేను మారనని చెప్పడం తప్ప చంద్రబాబు ఇచ్చిన మాట ఎప్పుడు నిలబెట్టుకోలేదని విమర్శలు చేశారు. కావున చంద్రబాబును ప్రజలు నమ్మి మోసపోవద్దని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం పై బురద చల్లడంకు తప్పుడు ప్రచారాలు చేస్తుంటారని ప్రజలు పట్టించు కోవద్దన్నారు. నవరత్నాలతో పాటు ప్రజలకు అవసరమైన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. విద్యా, వైద్యంకు పెద్ద పీటవేశారని వివరించారు. పింఛన్ పంపిణీ పారదర్శకంగా జరుగుతుంద న్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్ర పట్టంకు పాలభిషేకం చేసి పెరిగిన వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం పంపిణీ చేశారు. అలాగే మండలంలోని మాంబేడులో సచివాలయం పరిధిలో నిర్మించిన హెల్త్ సెంటర్, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డెప్ప, జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీనివాసులు,రాష్ట్ర ఆర్టీసీ ఉపాధ్యక్షులు విజయానంద రెడ్డి, జడ్పీటిసి సభ్యులు చల్లం పాళ్యం సుకుమార్, ఎంపీపీ బండి నాగరాణి, మాజీ జడ్పీటిసి సభ్యులు బండి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పద్మనాభ రెడ్డి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శిహేమసుందర్ రెడ్డి, సర్పంచ్ శిల్పా, ఎంపిటీసీ పుత్తూరు రాధిక పురంధర్ రెడ్డి, ఎంపిడివో ప్రేమ్‌రాజ్ కుమార్, అధికారులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపు



గూడూరు, జనవరి 5 ప్రభాతవార్త:ఈ నెల9వ తేది వెంకటగిరిలో జరిగే చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కోవూరు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన, మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణం, గూడూరు రూరల్ మండలం, చిల్లకూరు మండలం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, నాయకులు శివకుమార్, ఇస్రాయిల్ కుమార్, ఎండి అబ్దుల్ రహీం, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మకాయల నరసింహులు, ముమ్మడి అమరేంద్ర, నెలటూరు చిరంజీవి, మహిళలు గుండాల లీలావతి, గుండాల శ్రీదేవి, నెలటూరు సుప్రజా, పర్వీన్, మండల నాయకులు, కార్యకర్తలు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికచైతన్యబస్సుయాత్ర గోడపత్రికలు ఆవిష్కరణ



తిరుపతి,జనవరి 5ప్రభాతవార్త: టిడిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్మిక చైతన్యబస్సు యాత్ర గోడపత్రికలను శుక్రవారం తిరుపతిలోటిడిపి నేతలు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిఎన్‌టియుసి నేతలు పాల్గొన్నారు. ఈ కార్మిక చైతన్యబస్సు యాత్ర వైసిపి ప్రభుత్వం దగా,మోసాలపై ప్రజలను, కార్మికులనుచైతన్యం చేసేలా ఉంటుందన్నారు. జనసేన పార్టీనాయకులతో కలసి టిడిపి నాయకులు టెక్కలి నుండి కుప్పం వరకు యాత్ర విజయవంతం చేసేలా చూస్తామన్నారు.

## గంధపు మహోత్సవంలో గాలి భానుప్రకాశ్



పుత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త : గేట్‌పుత్తూరులోని ఆనంభట్టు రోడ్డులో శుక్రవారం జరిగిన నాగూరు ఖాదర్ వలి గంధపు మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ పాల్గొన్నారు. స్థానిక యువత మేళతాళాలు, బాణాసంచాతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆనంభట్టు రోడ్డు, పిళ్లారిపట్టు వీధుల్లో జరిగిన ఊరేగింపులో పాల్గొని భానుప్రకాశ్ ప్రార్థనలు చేశారు. తెలుగుదేశం పార్టీ ముస్లిమ్‌ల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, రూరల్ విభాగం అధ్యక్షుడు డి.రవికుమార్, టిఎన్‌టియుసి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు, మైనార్టీ నాయకులు ఖాజా పీర్, మహ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా ఓంశక్తి మాలధారణ పూజలు



తిరుపతి,జనవరి 5ప్రభాతవార్త: తిరుపతిరూరల్ గాంధీపురం శ్రీనగర్‌కాలనీలో ఓంశక్తి, సిద్దేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఓంశక్తిమాలధారణ భక్తులు అత్యంత వేడుకగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాలర్స్‌గ్రూప్ అధినేత దివాకర్‌రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు,దివాకర్‌రెడ్డి అభిమానులు ఆలయంలో ఉదయం అమ్మవారికి అంబలి పోసి సుమంగళిపూజ, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. రాత్రి అమ్మవారి ఊరేగింపు, గెరిగ మహోత్సవం జరిగాయి. కమిటీ సభ్యులు హేమలత, ఆలయ ధర్మకర్త గంగాధర, రూపేష్, నవీన్, మహిళ భక్తులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేక రథంపై కొలువుతీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

## రెండు లక్షల మందితో చంద్రబాబు బహిరంగ సభ

### టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి



వెంకటగిరి, జనవరి 5 ప్రభాతవార్త : ఈ నెల తొమ్మిదో తేది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వెంకటగిరిలో నిర్వహించే రా కదలిరా బహిరంగ సభకు రెండు లక్షల మంది జన సమీకరణ జరుగుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహించే వెంకటగిరి ఏర్పేడు మార్గంలోని హ్యాండ్లూమ్ టెక్నాలజీ వద్ద ఉన్న స్థలాన్ని పరిశీలించారు. రా కదలిరా తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వెంకటగిరిలో చంద్రబాబు నాయుడు సమావేశం పెడుతున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా పాఠం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు, చెంచయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### - వికసిత్ భారత్ సంకల్పను ప్రజల్లోకి తీసుకెళ్లాలి- తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప

గూడూరు, జనవరి 5 ప్రభాతవార్త : గూడూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్రప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అన్ని పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. త్వరలో జరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోల్ మేనేజ్‌మెంట్ చేసే విధంగా బూత్‌స్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేసే దిశలో సంస్థాగతంగా తీసుకోవాల్సిన నిర్ణయాలను వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశమంతటా కేంద్రప్రభుత్వం చేపట్టిన వికసిత భారత్ సంకల్ప యాత్ర వివరాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆవాస్‌యోజన, ఉజ్వల యోజన, ఈ-శ్రమ యోజన, రైతు భరోసా, ఆయుష్మాన్ భారత్, గర్భిణులకు చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి కేంద్రప్రభుత్వం విడుదల చేసే నిధుల వినియోగంపై వివరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంజా మోహన్, గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణమ నాయుడు, జిల్లా కార్యదర్శి గూడూరు టౌన్ ఇన్‌ఛార్జి బిందు మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్, గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, సాయి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులె కె.చెంచురెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దండు అభిలాష్‌రెడ్డి, సీనియర్ బీజేపీ నాయకుడు గాలి ప్రకాష్‌నాయుడు, టౌన్ యువమోర్చా అధ్యక్షులు శంకర్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎం.మహేష్‌బాబు, అర్బన్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛను ఆపరేశారన్న ఆవేదనతో ఆగిన గుండె!

### - సోగడబల్లలో తెదేపా మైనార్టీ నేత మృతి.



శాంతిపురం , జనవరి 5 ప్రభాతవార్త : మండలంలోని సోగడబళ్లకు చెందిన తెదేపా మైనార్టీ నేత సర్దార్ బాషా మృతి చెందారు. కాగా తమ త ండ్రికి వస్తున్న పెన్షన్ ఆపేశారన్న ఆవేదనకు లోనైన తమ తండ్రి మృతిచెందాడని అతని కుమారులు, కుటుంబీకులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ గ్రామానికి చేరుకుని సర్దార్‌బాషా మృతదేహంకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ బాషా మృతి తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. సర్దార్ బాష మృతికి స్థానిక వైకాపా నేతలే కారణమని ఆరోపించారు. ఇటీవల చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ గ్రామంలో చీరలు పంపిణీ చేశారని వాటిని సర్దార్ బాషా కుటుంబం తిరస్కరించారనే కారణంగా అతనికి వస్తున్న పింఛనును వాలంటీర్ గాయత్రి నిలిపేసిందన్నారు. విషయం తెలుసుకున్న సర్దార్ బాషా సచివాలయంకు వెళ్లి తనకు పింఛను ఎందుకు ఆపారని ప్రశ్నించగా సచివాలయ సిబ్బందితో వాగ్వాదం చోటు చేసుకుందన్నారు. దీంతో రక్తపోటు పెరిగి గుండెపోటు రావడంతో అక్కడే మృతి చెందినట్లు అతని కుటుంబీకులు వాపోయారన్నారు. గుండెపోటుతో మృతి చెందిన విషయం కుటుంబీకులకు తెలపకుండా సచివాలయ సిబ్బంది ఆస్పత్రికి తరలించడం సరికాదన్నారు. మృతి చెందిన సర్దార్ బాషా వేలిముద్రలు తీసుకుని పింఛను ఇచ్చినట్లు చెప్పడం దారుణమన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌లను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు విశ్వనాథనాయుడు, మణి, రమేష్, గోపాల్, మురళిలు పాల్గొన్నారు.

## సర్దార్ బాషా మృతిని రాజకీయం చేయవద్దు-వైకాపా నేతలు



శాంతిపురం, జనవరి 5 ప్రభాతవార్త : మండలంలోని సోగడబళ్లకు చెందిన సర్దార్ బాషా హృతిని దేశం నేతలు రాజకీయాలు చేయవద్దని ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, మండల కన్వీనర్ దండపాణి, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి రమేష్, చెంగప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సర్దార్ బాషా పెన్షన్ రాలేదని వాలంటీర్ వద్దకు వెళ్లగా వాలంటీర్ ఇంతవరకు నగదు అందలేదని సాయంత్రం పైన ఇస్తానని చెప్పడంతో సర్దార్ బాషా సైఒంత పనుల కోసం చెంగుబళ్ల సచివాలయంకు వెళ్లాడని అక్కడ గుండెపోటు వచ్చిందన్నారు. సచివాలయ సిబ్బంది అతన్ని 108లో కప్పంకు తరలించగా అప్పటికే అతనుమృతిచెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, దేశం నేతలు రాజకీయం చేయడం తగదన్నారు. కుప్పంలో వైకాపాకు ఆదరణ పెరుగుతుండడంతో ఇలాంటి చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ గత కొంతకాలంగా నియోజకవర్గంలో చీరలు పంచుతున్నారన్నారు. ఇప్పటికే సర్దార్ బాషకు రెండుసార్లు గుండెపోటు వచ్చిందని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు భాస్కర్‌రెడ్డి, చలపతి, రామచంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ట



యర్రావారిపాలెం,జనవరి5ప్రబాతవార్త : యర్రావారిపాలెంలోని ఏపీ మాడల్ స్కూలులో శుక్రవారం సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. హోమాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా విద్యాశాకాధికారి శేఖర్,ఉప విద్యాధికారి ఆనందరెడ్డి,మండల విద్యాశాకాదికారులు బాలసుబ్రమన్యం, సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, పాఠశాలకమిటీ చైర్మెన రవీంద్రనాధరెడ్డి, చెంగల్‌రాయులు, సరస్వతి, స్వాతి, జడ్పీటీసీ కరునాకరరెడ్డి, ఎంపీపీ చెంగల్‌రెడ్డి,సర్పంచి బాలసుబ్రమన్యం,మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, ఉపసర్పంచి హేమంత్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి,సిద్దరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త ప్రభావం

## ధృవీకరణ పత్రం రెవెన్యూ అధికారులకు అప్పగింత



కుప్పంరూరల్, జనవరి 5 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ పరిధి అమరావతి కాలనీలో ఉన్న ఇంటి స్థలం ధృవీకరణ పత్రాన్ని ఎట్టకేలకు రెవెన్యూ అధికారులకు పత్రం పొందిన వారు అప్పగించారు. శుక్రవారం 'వార్త'లో రెవెన్యూ లీలలు అన్న కథనం వెలువడిన విషయం విదితమే. అమరావతి కాలనీలో కళావతి అనే మహిళకు చెందిన ఇంటి స్థలంపై ధృవీకరణపత్రాన్ని కొందరికి రెవెన్యూ అధికారులు మంజూరు చేయడం వెలుగుచూసిన విషయం విదితమే. దీంతో శుక్రవారం ధృవీకరణ పత్రం పొందిన వారు మరలా దాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

## అవకాశం ఇస్తే...అవిలాల పంచాయతీ రూపురేఖలు మార్చేస్తా!

### - చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



తిరుపతిరూరల్, జనవరి 5 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఇంటింటా...ఊరూరా... సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆవేదన వ్యక్తం చేసారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవిలాల గ్రామ పంచాయతీ రూపురేఖలు మార్చేసి, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని స్పష్టం చేసారు. చంద్రగిరి నియోజకవర్గం 25 సంవత్సరాల చరిత్రను తిరగరాయబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు. మీ ఇంటివద్దకు మీ పులివర్తి నాని, 'బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమాన్ని శుక్రవారం అవిలాల గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని మాట్లాడుతూ ప్రజా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వైకాపా ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యే భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఏమి చేసాడని ప్రశ్నించారు. అర్హత ఉన్న రేషన్, పింఛన్లు తొలగిస్తున్నారన్నారు. తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వర‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయంలో అభివృద్ధి కుంటుబడిందని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అవ్వా తాతల ఆనందమే సిఎం వైఎస్ జగన్ ధ్యేయం

### - రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా



బంగారుపాళ్యం, జనవరి 5 ప్రభాతవార్త: అవ్వా, తాతల ఆనందమే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా అన్నారు. శుక్రవారం బంగారుపాళ్యంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుకపై అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంబి కుమార్‌రాజా మాట్లాడుతూ పాదయాత్రలో అవ్వా తాతలకు ఇచ్చిన మాట ప్రకారం సిఎం వైఎస్ జగన్ పెన్షన్ మొత్తంను పెంచుతూ పోయారన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తూ ఎన్నికలకు ముందు రూ.2 వేలకు పెంచిందన్నారు. వైకాపా పాలనలో రూ.2 వేల నుండి రూ.3 వేలకు పెరిగిందని, బడుగు, బలహీన వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. మండల పరిధిలో ఇప్పటి వరకు 12,145 పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం కొత్తగా 168 మందికి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, జడ్పీటిసీ సోమశేఖర్, స్థానిక సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఎంపిటిసీ ఉషారాణి, ఎఎంసి ఛైర్మన్ నారే సోమశేఖర్, వైస్ ఛైర్మన్ సర్దార్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సుబ్రమణ్యం, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, మండల యువత అధ్యక్షుడు జగదీష్, పలువురు వైకాపా నాయకులు, ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు శంకరయ్య, అవంతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న పాలన చిరస్మరణీయం

### -గడప గడపకు ఆత్మీయ పలకరింపులో చెవిరెడ్డి లక్ష్మీ



తిరుపతిరూరల్, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజక పాలన చేస్తున్నారని, జగనన్న పాలనలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందని చెవిరెడ్డి లక్ష్మీ అన్నారు. శుక్రవారం తిరుపతిరూరల్ మండలం బ్రాహ్మణపట్టు గ్రామ పంచాయతీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి, ప్రతి మహిళను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. బ్రాహ్మణపట్టులో జరిగిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అర్హులు ఎవరికైె సంక్షేమ పథకాలు అందకపోతే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజాసేవే పరమఅవధిగా భావించి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించటానికి వస్తున్న తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి, గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలను కుటుంబంలా భావించి సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపట్టు గ్రామ సర్పంచ్ టి.నాగజ్యోతి, వైకాపా సీనియర్‌నేత సుబ్రమణ్యంరెడ్డి, హేమాద్రిరెడ్డి, రాజారెడ్డి, వేణు, గ్రామ కార్యధర్శి దుష్యంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మంత్రులు



తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం రాష్ట్రమంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మంత్రి మేరుగ నాగార్జున దర్శించుకున్నారు. ఆలయంలో వేర్వేరుగా చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీ కాలభైరవ స్వామికి పుష్పాలంకరణ సేవ



నగరి, జనవరి 5 ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని శ్రీ కామాక్షి సమేత కరకంతేశ్వర ఆలయంలోని శ్రీ కాలభైరవ స్వామికి శుక్రవారం అష్టమి పూజల్లో భాగంగా పుష్పాలంకరణ సేవ చేశారు. అలంకరణ భక్తులను అమితంగా ఆకట్టుకుంది. అష్టమి పూజలను పురస్కరించుకుని కాల భైరవ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి పాలు, పెరుగు, పంచామృతంతో అభిషేకం చేశారు. అభిషేకానంతరం పుష్పాలతో అలంకరణ చేయగా భక్తులను అమితంగా ఆకట్టుకుంది. భక్తులు స్వామిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రణాళికల మేరకే గ్రామీణాభివృద్ధి పనులు

### జడ్పీసిఈవో ప్రభాకర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త : పంచాయతీల అభివృద్ధి నిధుల సద్వినియోగానికి సంబందించి గ్రామస్థాయిలోనే ప్రణాళికలు రూపొందించాలని సిఈవో ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి లోని విస్తరణ శిక్షణ కేంద్రంలో 8 జిల్లాలకు సంబందించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్నా రు. ఈసందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధి, ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయని వివరించారు. గ్రామంలో ప్రజల అవసరాలేమిటో సామాజిక అవసరాలేమిటో గ్రామసభల ద్వారా ఆమోదించాల్సి ఉంటుందన్నారు. గ్రామ ప్రజలు అభిప్రాయాలను పంచాయతీ సేకరించి ప్రణాళికలను రూపొందించి ఆమోదించాల్సి ఉంటుందని వివరించారు. ఈ అంశాలపై రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణకు ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరాల యానికి విచ్చేయడంతో ఏపి పంచాయతీరాజ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి తాలూకా ఎన్జీవో అధ్యక్షులు సి.చెంచుతర్నంయాదవ్ స్వాగతం పలికారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు పూజలను చేయించుకుని స్వామిఅమ్మవార్ల ప్రత్యేకదర్శనం చేసుకున్నారు. దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు.దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.